TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 82 | శుక్రవారం 24 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




విద్యార్థులతో కేంద్రం చర్చలు

## జరపాలి: ప్రియాంక గాంధీ

పేపర్ లీకేజీలు, విద్యా వ్యవస్థలో లోపాలపై జంతర్ మంతర్ వద్ద ఆందోళన బాట పట్టిన విద్యార్థుల డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ప్రస్తుత వ్యవస్థపై నమ్మకాన్ని కోల్పోయారని, వారి సమస్యలను పరిష్కరించడానికి వారితో నేరుగా మాట్లాడాలని ఆమె డిమాండ్ చేశారు.

విద్యార్థుల డిమాండ్లను వినాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రియాంక పేర్కొన్నారు. వ్యవస్థ అందించే అరకొర పరిష్కారాలను విద్యార్థులు ఇకపై అంగీకరించే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్, దాడి ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమె కోరారు.'

2

# 'ఆయనవన్నీ వేరే పార్టీలు'..

- గ్లోబరీనా కేటీఆర్ బినామీ సంస్థ
- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారు
- అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలి
- హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారు
- ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదు
- మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే
- బీజేపీలో అంతర్గత కలహాలు
- బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదు
- కేటీఆర్ దావత్‌పై రేవంత్ సెటైర్





బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గ్లోబరీనా కేటీఆర్ బినామీ సంస్థ అని ఆరోపించారు. ఈరోజు(గురువారం) మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని జదీూజు పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

## ఢిల్లీలో మెట్రో స్టేషన్ల మూసివేత..

జోక్యం చేసుకోవాల్సి వస్తుందన్న సుప్రీంకోర్టు..



దేశ రాజధాని ఢిల్లీలో సీజేపీ (జబీూ) నిరసనల నేపథ్యంలో పలు మెట్రో స్టేషన్లను మూసివేయడంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలతో పాటు సుప్రీంకోర్టుకు వచ్చే న్యాయవాదులు, వ్యాజ్యదారులు, కోర్టు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు

2



2

ప్రధాని నివాసం ముందు

## కాంగ్రెస్ నిరసన.. వాంగ్‌చుక్ భార్య విమర్శలు

న్యూఢిల్లీలోని ప్రధాని నివాసం ముందు జులై 21న నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ నిరసన కార్యక్రమం చేపట్టడాన్ని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి విమర్శించారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు

## ప్రతిపక్షాల పట్టు..



2

నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ రేపటికి వాయిదా పడింది.



## విద్యార్థి సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు: బల్మూర్

భారత్‌ను భయంతో కాదు..

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగంతో నడపాలి: ఉత్తమ్

2



యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు.


నీట్‌తోపాటు అన్ని అంశాలపై చర్చకు

## కేంద్రం సిద్ధం: ఎంపీ లక్ష్మణ్

2

పార్లమెంట్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్ సహా అన్ని అంశాలపై చర్చించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా జరగనివ్వకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం అయ్యేలా వ్యవహరిస్తున్నారంటూ ఎంపీ రాహుల్‌గాంధీతోపాటు కాంగ్రెస్ పార్టీపై ఆయన మండిపడ్డారు.



# 'ఆయనవన్నీ వేరే పార్టీలు'..

# విద్యార్థులతో కేంద్రం చర్చలు జరపాలి: ప్రియాంక గాంధీ

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

పేపర్ లీకేజీలు, విద్యా వ్యవస్థలో లోపాలపై జంతర్ మంతర్ వద్ద ఆందోళన బాట పట్టిన విద్యార్థుల డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ప్రస్తుత వ్యవస్థపై నమ్మకాన్ని కోల్పోయారని, వారి సమస్యలను పరిష్కరించడానికి వారితో నేరుగా మాట్లాడాలని ఆమె డిమాండ్ చేశారు.విద్యార్థుల డిమాండ్లను వినాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రియాంక పేర్కొన్నారు. వ్యవస్థ అందించే అరకొర పరిష్కారాలను విద్యార్థులు ఇకపై అంగీకరించే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్, దాడి ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమె కోరారు.'మీరు సోషల్ మీడియాలో విద్యార్థులపై నమ్మకం ఉందని ట్వీట్లు చేస్తారు, కానీ రాత్రికి రాత్రే వారిపై లాఠీఛార్జ్ చేయిస్తారు. నిజంగా విద్యార్థులపై శ్రద్ధ ఉంటే నేరుగా పిలిచి మాట్లాడండి' అని ఆమె కేంద్రానికి సవాల్ విసిరారు. ప్రభుత్వ తీరును విమర్శిస్తూ ఒక ఉదాహరణ ఇచ్చారు: 'పిల్లలు డిజైనర్ అవుతానంటే, తండ్రి ఏమీ వినకుండా ఇంజనీరింగ్ కాలేజీలో సీటు బుక్ చేశానని చెప్పినట్లుగా ఉంది ప్రభుత్వ ప్రవర్తన' అని ప్రియాంక అన్నారు.నాయకులు తమ భయాలను పక్కనబెట్టి.. జంతర్ మంతర్ వద్ద వేలాదిగా తరలివచ్చిన యువత ఆవేదనను వినాలని, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఒక నూతన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

# ఢిల్లీలో మెట్రో స్టేషన్ల మూసివేత..

## జోక్యం చేసుకోవాల్సి వస్తుందన్న సుప్రీంకోర్టు..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలో సీజేపీ (జబ్రీ) నిరసనల నేపథ్యంలో పలు మెట్రో స్టేషన్లను మూసి వేయడంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలతో పాటు సుప్రీంకోర్టుకు వచ్చే న్యాయవాదులు, వ్యాజ్యదారులు, కోర్టు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్నంలోగా పరిస్థితి సరిదిద్దకపోతే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలను కారణంగా చూపుతూ ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ వరుసగా రెండో రోజు కూడా 16 మెట్రో స్టేషన్లను మూసివేసింది. ఈ నిర్ణయంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మెట్రో స్టేషన్ల మూసివేత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ బార్ అసోసియేషన్ ఓ పిటిషన్ వేసింది. దీనిపై సీజేఐ స్పందిస్తూ.. మధ్యాహ్నం వరకు వేచి చూద్దామని, ఆ తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే తాము జోక్యం చేసుకుంటామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, నిరసనకారులు జంతర్ మంతర్ వద్ద తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు . ప్రశ్నపత్రాల లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్లు చేస్తున్నారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు ఢిల్లీ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మరోవైపు పార్లమెంట్‌ను కూడా ఈ లీకేజీ వ్యవహారం కుదిపేస్తోంది. అధికార, విపక్ష ఎంపీల పోటాపోటీ నిరసనలతో సభ పలుసార్లు వాయిదా పడింది.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ప్రతిపక్షాల పట్టు.. లోక్‌సభ రేపటికి వాయిదా

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు.ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు.

# ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్ నిరసన.. వాంగ్‌చుక్ భార్య విమర్శలు

ఇంటర్నెట్ డెస్క్:

న్యూఢిల్లీలోని ప్రధాని నివాసం ముందు జులై 21న నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ నిరసన కార్యక్రమం చేపట్టడాన్ని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి విమర్శించారు. కాంగ్రెస్ నిరసనల్లో చిత్తశుద్ధి లోపించిందని అన్నారు. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు నిరసనకు దిగినప్పుడే కాంగ్రెస్ కూడా వచ్చి నిరసనల్లో పాలుపంచుకుని ఉండాల్సిందని వ్యాఖ్యానించారు. పేపర్ లీక్ ఉదంతంపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ జంతర్‌మంతర్ వద్ద తొలుత ఆమరణ దీక్ష ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ తరువాత పోలీసులు ఆయనను ఆసుపత్రికి తరలించడంతో ప్రస్తుతం అక్కడే దీక్షను కొనసాగిస్తున్నారు.నిరసనల్లో రాజకీయ పార్టీలు కూడా రంగ ప్రవేశం చేయడంపై వాంగ్‌చుక్ భార్య పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వాంగ్‌చుక్ పేరుప్రఖ్యాతులను తమకు అనుకూలంగా వాడుకునేందుకు రాజకీయ పక్షాలు ప్రయత్నిస్తున్నాయని



ఆరోపించారు. అయితే, ప్రజలను మభ్యపెట్టడం ఇక సాధ్యం కాదని అన్నారు. చిత్తశుద్ధి లేని వారిని యువతే పంపించేస్తారని అన్నారు. కాక్రోచ్ జనతా పార్టీ సారథ్యంలో నిరసనలు రాజకీయ పక్షాలకు గట్టి సందేశం పంపించాయని ఆమె అన్నారు. తమ దృష్టిలో పార్లమెంటే అత్యున్నత వ్యవస్థ అని, తమకు ఇక ప్రతిపక్షం, పాలకపక్షం లేదని వ్యాఖ్యానించారు. పార్లమెంటే ఈ అంశంపై దృష్టి సారించాలని కోరుతున్నామని అన్నారు. రాజకీయ లక్ష్యాలు లేని వారు తమతో కలిసి రావచ్చని అన్నారు.నిజాయతీ, స్వచ్ఛత పునాదిగా ఈ ఉద్యమం ఆరంభమైందని గీతాంజలి చెప్పారు. సొంత ఎజెండాలతో వచ్చే వారు తమంతట తామే పక్కకు తప్పుకోవాల్సి వస్తుందని అన్నారు. పార్లమెంటు వరకూ విద్యార్థులు చేపట్టిన మార్చ్‌ను కేంద్రం అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, పార్టీ ఇతర నేతలు జులై 21న ప్రధాని నివాసం ముందు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. దీంతో, పోలీసుల రాహుల్ గాంధీని అక్కడి నుంచి బలవంతంగా తరలించాల్సి వచ్చింది.

## గ్లోబరీనా కేటీఆర్ బినామీ సంస్థ

## గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారు

## అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలి

## హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారు

## ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదు

## మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే

## బీజేపీలో అంతర్గత కలహాలు

## బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదు

## కేటీఆర్ దావత్‌పై రేవంత్ సెటైర్



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గ్లోబరీనా కేటీఆర్ బినామీ సంస్థ అని ఆరోపించారు. ఈరోజు(గురువారం) మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని జదీూజు పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

### కేటీఆర్ బర్త్‌డేపై ఆసక్తికర వ్యాఖ్యలు

కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు.

### నాకు రెండు ఓట్లు లేవు..

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ూ×=) ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. ూ×=.. నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు.

### పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే..

బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. ూ×= ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. ూ×= పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.

### మేం చెప్పిందే చేస్తున్నాం...

బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# భారత్‌ను భయంతో కాదు.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంతో నడపాలి: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతకు లాఠీలు, కేసులే బీజేపీ సమాధానమనమంటూ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కే అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు.యువత భవిష్యత్తుపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల మధ్య నిలిచిన రాహుల్ గాంధీ నిజమైన ప్రజానాయకుడన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వానికే దేశం మద్దతిస్తుందని తెలిపారు. భయపెట్టి ప్రజల స్వరాన్ని శాశ్వతంగా అణచలేరని అన్నారు. విద్యార్థుల కలలను సంకెళ్లతో బంధించలేరని స్పష్టం చేశారు. యువత ఆశయాలను జైళ్ల గోడల మధ్య నిర్బంధించలేరన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ ఓడించలేరని.. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ చారిత్రక బాధ్యత అని వెల్లడించారు. 'యువత విద్వేషం కాదు... విశ్వాసం కోరుకుంటోంది. అహంకారం కాదు... జవాబుదారీతనం కోరుకుంటోంది. ప్రచారం కాదు... పారదర్శక పాలననే యువత కోరుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు. 2029 ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని ఉత్తమ్ వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రత్యామ్నాయం అందిస్తోందన్నారు. తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందిస్తోందని తెలిపారు. ప్రజల గొంతు వినే ప్రభుత్వాలే చరిత్రలో నిలుస్తాయన్నారు. 'భారత్‌ను భయంతో కాదు.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంతో నడపాలి' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# విద్యార్థి సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు: బల్మూర్ వెంకట్

హైదరాబాద్,

: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని బీఆర్ఎస్ ఖండించలేదని, బీజేపీని ప్రశ్నించే ధైర్యం కూడా ఆ పార్టీకి లేదని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో కేటీఆర్ మహాధర్నా చేపట్టడం సిగ్గుచేటని విమర్శించారు. శాంతియుతంగా నిరసనలు చేపడితే ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించదని, కానీ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంస్థ తెలంగాణలోనే పుట్టిందని, ఆ సంస్థతో కేటీఆర్‌కు సంబంధాలున్నాయని బల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఆ సంస్థ నిర్మించిన ఫామ్‌హౌస్‌లోనే కేటీఆర్ ఉంటున్నారని, సంస్థకు సంబంధించిన భూములు కూడా ఆయన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 2019లో ఇంటర్ పరీక్షల నిర్వహణకు గ్లోబరీనా సంస్థకు అక్రమంగా టెండర్లు కేటాయించారని, ఆ సంస్థపై జేఎన్‌టీయూ హైదరాబాద్, జేఎన్‌టీయూ కాకినాడలో కేసులు నమోదైనా చర్యలు తీసుకోలేదన్నారు. 26 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వ్యవస్థపై అప్పటి ప్రభుత్వం స్పందించలేదని, దీనిపై కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూ–జుమీ కొత్త పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేసి సీబీఎస్‌ఈతో కూడా వ్యవహరిస్తోందని బల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఇప్పుడు విద్యార్థుల కోసం పోరాడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కూడా కేటీఆర్ ప్రమేయంపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో పేపర్ లీకేజీలు ఎక్కువగా జరిగాయని విమర్శించారు.

### బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం పదిరోజుల ముందే దుబాయ్ ట్రిప్..

ఇదిలా ఉంటే.. కేటీఆర్ బర్త్‌డే వేడుకలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బల్మూర్ వెంకట్. కేటీఆర్ తన పుట్టిన రోజు కోసం పదిరోజుల ముందే దుబాయ్ వెళ్లారని, అక్కడ సినీ పరిశ్రమకు చెందిన కొందరితో కలిసి బర్త్‌డే పార్టీ జరుపుకున్నారని అన్నారు.

# గచ్చిబౌలిలో ఘనంగా దర్గా చిన్న గౌడ్ పైల్వాన్ జన్మదిన వేడుకలు...

హైదరాబాద్ దర్గా చిన్న గౌడ్ ఫైల్ మాన్ జన్మదిన వేడుకలు గచ్చిబౌలిలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అభిమానులు భారీ ఎత్తున హాజరై చిన్నబాయి కి గజమాలతో బాన సంచాలు కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు





తెలియజేశారు అనంతరం దర్గా చిన్న గౌడ్ పైల్వాన్ మాట్లాడుతూ నా అభిమానుల ఆప్యాయతలు ఎల్లప్పుడూ నాకు ఇలాగే ఉండాలని నా జన్మదిన వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని దర్గా పైల్వాన్ అన్నారు..







### నకిరేకల్ నియోజకవర్గం :-

ఈ నెల 25వ తేదీన చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తొలి ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.అలాగే ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని , భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌పై కాంగ్రెస్ ఆందోళన.. నల్లగొండలో భారీ ర్యాలీ, మోదీ దిష్టిబొమ్మ దహనం

**నల్లగొండ, జూలై 23 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఘటనతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టును నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. శ్రీనగర్‌లోని రాష్ట్ర మంత్రి





కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శిబిర కార్యాలయం నుంచి గడియార స్తంభం కూడలి వరకు కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ ఢిల్లీలో రాహుల్ గాంధీపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడితో సమానమని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమీర్, మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం అనుప్‌రెడ్డి, ప్రాంతీయ రవాణా సంస్థ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, మారగోని నవీన్ గౌడ్, అల్లి సుభాష్ యాదవ్, ఖయ్యూం బేగ్, ఇబ్రహీం, గుండబోయిన వెంకన్న యాదవ్, ఖలీల్, సమద్, వజ్జ రమేష్ యాదవ్, ఇర్ఫాన్, మామిడి కార్తీక్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, దుబ్బ అశోక్ సుందర్, కరుణాకర్‌రెడ్డి, చిన్నాల జానయ్య, ప్రదీప్ నాయక్, సంకు ధనలక్ష్మి, కత్తుల కోటి, పాదం అనిల్‌కుమార్, వెంకన్న గౌడ్, ముజ్జు, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, పెరికే, అంజయ్యతో పాటు పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ, విద్యార్థులకు మద్దతుగా శాంతియుతంగా నిరసన తెలిపిన ఏఐసీసీ అగ్రనేతలు శ్రీ రాహుల్ గాంధీ గారు, శ్రీమతి ప్రియాంక గాంధీ గార్లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ




బోడుప్పల్, ఘట్కేసర్ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ–ముఖ్య అతిథులు డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి గారు, ఇన్చార్జి గజ్జలకాంతం గారు, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, డివిజన్ అధ్యక్షులతో పాటు మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ గారు ర్యాలీలో పాల్గొన్నారు.నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ, విద్యార్థులకు మద్దతుగా శాంతియుతంగా నిరసన తెలిపిన ఏఐసీసీ అగ్రనేతలు శ్రీ రాహుల్ గాంధీ గారు, శ్రీమతి ప్రియాంక గాంధీ గార్లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మల్కాజ్గిరి నగరపాలక సంస్థ బోడుప్పల్, ఘట్కేసర్ సర్కిల్లో కాంగ్రెస్ శ్రేణులు శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,యువజన మరియు మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తూ పోచారం డివిజన్ మరియు ఘట్కేసర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో



శ్రీ రాహుల్ గాంధీ గారి అరెస్ట్ ను ఖండిస్తూ జోడిమెట్ల ఎక్స్ రోడ్ వద్ద రోడ్డుపై కూర్చుని నిరసన తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియడం జరిగింది.







**నకిరేకల్ :-**

చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వారాల రమేష్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన...!!ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

# తుర్కపల్లి మండలంలో 100% ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బీఎల్ఓలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మానం.

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (రా×=) కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఓలు) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రతి బీఎల్ఓ చేసిన కృషిని అభినందించిన బీర్ల





ఐలయ్య గారు, ఓటరు జాబితా పటిష్టంగా ఉండటం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సేకరించి, 100 శాతం మ్యాపింగ్ పూర్తి చేసిన బీఎల్ఓల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీఎల్ఓలకు సన్మానంతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేసి వారి సేవలను గుర్తించారు. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో పార్టీ బలోపేతం, ఓటరు నమోదు కార్యక్రమాల్లో చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఓలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాయకుని తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు -- తండా వాసులతో కలిసి నృత్యం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాయకుని తండాలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు సర్పంచ్ ధీరవత్ రవీందర్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తండా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో తీజ్ పండుగ ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు తండా ప్రజలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆయన తండా వాసులతో కలిసి









ఉత్సాహంగా నృత్యం చేయడం అక్కడి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానికులు ఆనందోత్సాహాలతో ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ సౌభాగ్యం, సుఖశాంతి, మంచి వర్షాలు, సమృద్ధి పంటల కోసం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్ట సంప్రదాయమని పేర్కొన్నారు..తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. తండాల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి అన్ని రంగాల్లో గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారుతీజ్ పండుగ సందర్భంగా నాయకుని తండా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, తండా పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# దిద్దుబాటు లేకుంటే కొద్దిపాటే మేలు



'మునిమాపు తొవ్వదప్పి తెల్లందాక దేవులాడింద'న్న తెలంగాణ సామెత మన ప్రభుత్వాల పనితీరు కు అద్దం పడుతోంది. దేశ యువతరం అంశాన్ని డీల్ చేయడంలో కేంద్ర ప్రభుత్వమైనా, 'ఎల్‌నినో వాతావరణ' ప్రభావాన్ని ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వమైనా చేస్తున్నదదే! మసక వెలుతురైనా మాయం కాకముందే (మునిమాపు) దారితప్పి ఉండకపోతే తెల్లవార్లూ వెతుకులాట తిప్పలు తప్పుతాయి కదా! సమస్య వేళ్లూనుతున్నపుడో, జటిలం కాకముందో... సకాలంలో సర్కార్లు స్పందించి వుంటే పరిస్థితి ఇంతదాకా వచ్చేది కాదు. 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్న' చందంగా ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎల్–నినో వాతావరణ ప్రతికూల ప్రభావం మీద ఉన్న ట్టుండి హడావుడి చేస్తోంది. సరైన కసరత్తు, హేతుబద్ధమైన విధివిధానాలు లేకుండానే 'నిపుణుల కమిటీ' ఏర్పాటు చేసి, అంతా దాంతోనే అయిపోతుందన్నట్టు వ్యవహరిస్తోంది. 'గోరుచుట్టుపై రోకటి పోట'న్నట్టు ఇప్పటికే సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్న రైతన్నకు ఎల్–నినోతో వచ్చిన వర్షాభావ పరిస్థితులు కంటతడి పెట్టిస్తున్నాయి. సీజన్ దాటిపోతున్నా ఇంకా అధిక శాతం భూముల్లో సాగు మొదలు కాలేదు. సాగు మొదలైన చోట వర్షాలు లేక విత్తిన విత్తనాలు, నారు ఎండవేడికి మాడిపోతున్నాయి. ఎప్పట్నుంచో వస్తున్న ఎల్‌నినో హెచ్చరికల్ని బేఖాతర్ చేసి, తగిన ముందుస్తు చర్యలు చేపట్టని నిర్లక్ష్యం వల్ల తలెత్తిన విపరిణామాలు ముదురుతున్నాయి. దుక్కులు దున్ని, విత్తనాలు, –ఎరువులు సిద్ధం చేసుకొని సాగు మొదలెట్టాకో, ఒక్క బలమైన వానకోసం ఆకాశంవైపు ఆశగా చూస్తూ సాగుకు రైతు సన్నద్ధమైనప్పుడో ప్రభుత్వం కొత్తగా 'అవగాహన' మాటలు చెబుతోంది. వ్యవసాయ, ఇతర అనుబంధ రంగాల నిపుణులతో సదస్సులు నిర్వహిస్తోంది. పంట మార్పిడికి రైతు సిద్ధం కావాలని, ఎల్‌నినో ప్రభావంవల్ల తలెత్తిన వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా దాన్ని ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావాలని ఇప్పుడు పిలుపినిస్తోంది. స్వల్పకాలిక, ఆరుతడి పంటల సలహాలు, సూచనలు చేస్తూ ప్రత్యామ్నాయ పంటసాగు ప్రణాళిక రూపొందించాలని అధికారుల్ని ఆదేశిస్తోంది. సమస్యపై సర్కారుకు సరైన అవగాహన, పరిష్కారాలపై తగిన దృక్పథం లేదు అనడానికి 'నిపుణుల కమిటీ' ఏర్పాటు తీరే నిదర్శనం. కమిటీ కూర్పు, ప్రస్తావించిన అంశాలు, అప్పగించిన బాధ్యత, ఏర్పాటు సమయం నివేదికకు సమయ పరిమితులు లేని వైనం... అంతా అస్తవ్యస్తమే! ూశ్రీంశీ =ఝుస – 'కట్టలు' తెంచుకుంటున్న అవినీతి వాతావరణ మార్పుల్లో భాగంగా సముద్ర ఉపరితల గాలులు వేడెక్కడం వల్ల తలెత్తే ఎల్‌నినో ప్రతికూల ప్రభావాలపైన ప్రపంచమంతా కోడై కూస్తుంటే మనవాళ్లకు ఇంకా అనుమానాలే! నిపుణుల కమిటీ ఏర్పరస్తూ ఇచ్చిన ఉత్తర్వుల్లో (జిఒ ఆర్‌టి నం : 427) ఎల్‌నినో ప్రభావం ఉండగల (లైక్లీ ఎఫెక్ట్) అవకాశాలను అంచనా వేయాలని నిర్దేశించారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, నికరంగా సగటు వర్షపాతం తగ్గి, సీజన్ ముగుస్తోందని రైతులు అల్లాడుతుంటే 'ఎల్‌నినో ప్రభవం ఉండగల ఆస్కారం' గురించి ఇంత ఆలస్యంగా, అనుమానాస్పదంగా పేర్కొనడమే విస్మయం కలిగిస్తోంది. కమిటీ కూర్పుతోపాటు వారికి అప్పగించిన పనులు బాధ్యతలు, ఇంకా పొందుపరచాల్సిన పలు అంశాలు సూచిస్తూ ప్రముఖ విధాన విశ్లేషకుడు ప్రొఫెసర్ దొంతి నర్సింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. ఎల్‌నినో ప్రభావం ఎప్పుడో మొదలై, వ్యవసాయ ప్రతికూల వాతావరణం బలపడుతున్న దశలో ఇంకా ప్రాథమిక స్థాయి చర్యల్ని ఆయన ఈ లేఖలో తప్పుబట్టారు. చాలా అంశాల్ని ప్రస్తావిస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై పలు దిద్దుబాటు చర్యలు సత్వరం చేపట్టాలని సూచించారు. 27 మంది సభ్యుల్లో 8 మంది మాత్రమే సమాచారం, పరిశోధన, ప్రభావాల అంచనా, విశ్లేషణ, సిఫారసులు చేయగల స్థితిగలవారైతే 18 మంది సిఫార్సుల అమలు, ఆర్థిక నిర్వహణ స్థాయి కలిగి, నివేదికలను స్వీకరించే హోదాల వారున్నారని ఆయన విశ్లేషించారు. ఇక కమిటీకి చైర్మన్‌గా ఉన్న డా. జి.చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్రప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడి హోదాలో సమన్వయం సమర్థంగా నిర్వహించగలరు కానీ, ఇందులో 'రాష్ట్ర ప్రణాళిక మండలి' పాత్ర –ప్రమేయాలు ఏమిటని ప్రశ్నించారు. ఇదివరకే ఈ అంశంపై చేసిన కృషికి సమన్వయ పరచాలన్నారు. ఎల్‌నినో ప్రభావంవల్ల ఇప్పటికే జరిగిన నష్టంపై అధ్యయనం, అంచనాలలో ఒక మధ్యంతర నివేదిక ఇచ్చేలా కమిటీకి బాధ్యత అప్పగించాలని సూచించారు. సభ్యుల్లో అత్యధికులు ముందే బిజీగా ఉండేవారు కనుక, అనుభవజ్ఞులైన వారితో ఒక డ్రాఫ్టింగ్ సబ్ కమిటీనైనా ఏర్పాటు చేయాలి. అటు తర్వాతే పంటమార్పిళ్లు తదితరాలతో ప్రత్యామ్నాయ ప్రణాళిక, సిఫారసులతో సమగ్ర నివేదిక ఇస్తే సముచితంగా ఉంటుందన్నది ఈ లేఖలో స్థూల అభిప్రాయం. ప్రతికూల ప్రభావాలను తట్టుకునేలా రైతుల్ని సన్నద్ధం చేయడానికి, సాగు విధానాల పద్ధతుల్ని సంస్కరించే సిఫారసులకు ముందు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రభుత్వ పలు విధానాలను సమీక్షించాలి.రాగల మార్పుల దృష్ట్యా ప్రస్తుత సాగునీటి ప్రాజెక్టుల స్థితి –నిర్వహణ, విద్యుత్ సరఫరా పరిస్థితి, పంట ప్రోత్సాహకాలు, బీమా, భూగర్భజలాల నిబంధనలు.. వంటి పలు అంశాల్లో సమీక్ష, అవసరమైన మార్పులు తక్షణావసరం. ఇవన్నీ ఎప్పుడో జరగాల్సినవి. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ (సిజిఆర్) వంటి పర్యావరణ రంగంలో పనిచేస్తున్న పలుసంస్థలు ఎల్‌నినో గురించి ఎప్పటి నుంచో చెబుతున్నాయి.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హొండా షోరూంలో ఇటీవల హొండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% యువతకు నచ్చే విధంగా హొండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హొండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హొండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హొండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హొండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

**పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.**

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలి:

### పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బొల్గూరి కిరణ్ కుమార్







**నల్లగొండ,జులై 23 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ఢిల్లీలో జంతర్‌మంతర్ వేదికగా జాతీయ అర్హత--ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నాపత్రం లీకేజీ--2026 ఘటనను నిరసిస్తూ పర్యావరణ శాస్త్రవేత్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా, అలాగే విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడులను ఖండిస్తూ తెలంగాణలోని ఐక్య విద్యార్థి సంఘాలు జులై 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఫ్రంట్ (పీడీఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బొల్గూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఢిల్లీలో నిర్వహించిన 'పార్లమెంట్ ముట్టడి' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీచార్జి, భాష్పవాయు ప్రయోగం, విచక్షణారహిత దాడులు, నిర్బంధాలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, జాతీయ పరీక్షల సంస్థను (ఎన్‌టీఏ) రద్దు చేయాలని, వీబీఎస్ఏ బిల్లును ఉపసంహరించుకోవాలని, దేశంలో విద్య కేంద్రీకరణ విధానాలను నిలిపివేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన ఘటనలపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర విద్యాసంస్థల బంద్‌కు పీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని, విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాహుల్‌కు సంఘీభావంగా దేవరకొండలో కాంగ్రెస్ ఆందోళన

## ప్రజాస్వామ్య స్వరాన్ని అణచలేరు: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**నల్లగొండ/దేవరకొండ, జులై 23 (అన్వేషనేత్రం ప్రతినిధి)**

: కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ బస్టాండ్ ఎదుట గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాష్ నేతతో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, జాతీయ విద్యార్థి సంఘం, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన సందర్భంగా రాహుల్ గాంధీపై జరిగిన దాడి ప్రజాస్వామ్య చరిత్రలో దురదృష్టకర ఘటనగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడు తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేసే హక్కు కలిగి ఉంటాడని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. "రాహుల్ గాంధీపై జరిగిన దాడి ఒక వ్యక్తిపై కాదు... రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి" అని ఆయన వ్యాఖ్యానించారు. నెహ్రూ--గాంధీ కుటుంబం స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశాభివృద్ధి వరకు విశేష సేవలు, త్యాగాలు చేసిందని పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేయగా, ఇందిరా గాంధీ దేశ సమగ్రతను బలోపేతం చేసే నిర్ణయాలు తీసుకున్నారని, రాజీవ్ గాంధీ సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి మార్గం సుగమం చేశారని చెప్పారు. సోనియా గాంధీ క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని, అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ రాహుల్ గాంధీ రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. ప్రజల తరఫున ప్రశ్నించే నాయకుడి గొంతును అణచివేయాలనే ఉద్దేశంతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం కక్షసాధింపు ధోరణిని అవలంబించడం దేశానికి శ్రేయస్కరం కాదన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఆందోళన చెందుతోందని, ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలనే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ప్రజాస్వామ్యాన్ని, సత్యాన్ని ఎవరూ అణచలేరని బాలు నాయక్ స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమని తెలిపారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక విలువల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, రాహుల్ గాంధీ చేపడుతున్న ప్రజా పోరాటానికి దేవరకొండ ప్రజల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. నిరసన అనంతరం కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.

# ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు..

## సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 23 ( అన్వేషనేత్రం):**

జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని నియంత్రిస్తూ, ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా పోలీస్ ఎస్పీ నరసింహ తెలిపారు. గురువారం సూర్యాపేట కొత్త బస్టాండ్, పరిసర రోడ్లను స్థానిక పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులతో కలిసి ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు సజావుగా వచ్చి వెళ్లేలా ప్రత్యేక మార్గాలను (రూట్లను) ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. బస్టాండ్ చుట్టుపక్కల రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు రోడ్లపైకి రాకుండా, తమ పరిధిలోనే వ్యాపారాలు చేసుకోవాలని, లేనిపక్షంలో చర్యలు ఉంటాయని తెలిపారు. బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని ఆదేశించారు. పొరుగు ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు సూర్యాపేట పట్టణంలో ప్రయాణం సురక్షితంగా, సులభంగా ఉండేలా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్, పాల్గొన్నారు.

# సూర్యాపేటను దేశంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### పేట ప్రజల దాహార్తిని తీర్చేందుకు త్వరలో దోసపాడు ప్రాజెక్టు పునఃప్రారంభం.

### 24 వ వార్డులో 5 లక్షల వ్యయంతో మురికి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది.





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జిల్లా: 23 ( అన్వేషనేత్రం )**

: సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24వ వార్డు సీతారాంపురం ప్రాంతంలో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా మంజూరైన 5 లక్షలతో మురికి కాలువ (డ్రైనేజీ) నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డుకు విచ్చేసిన చైర్‌పర్సన్‌కు 24వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ లు శాలువాతో ఘనంగా సన్మానం చేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలోని శివారు ప్రాంతాలతో పాటు అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సూర్యాపేటను నిర్మించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడిని నివారించేందుకు దోసపాడు ప్రాజెక్టును పునరుద్ధరించి, సూర్యాపేట ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం అందించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. సూర్యాపేట సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు భాగస్వాములు కావాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :23 ( అన్వేషనేత్రం ):**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 48, 17వ వార్డుల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నిజమైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, అవసరమైన పత్రాలతో ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 75 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ఫారాలు నింపించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా డబుల్ ఓట్లను తొలగించే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ చేపడుతుందని పేర్కొన్న ఆయన, ఆగస్టు 3వ తేదీ వరకు ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి పట్టణంలోని అన్ని వార్డుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను విస్తృతంగా పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, 48వ వార్డు కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, 17వ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాలగాని కృష్ణ, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, దండ అరవింద్ రెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, ధర్మ నాయక్, ఖాదర్, పప్పీ, ప్రవీణ్ కుమార్, రమేష్, కృష్ణ, మల్లయ్య, మన్సూర్, నరేష్, పవన్, వీరన్న, రమేష్, వార్డు ఆఫీసర్ నాగార్జున, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టండి.. భూగర్భ జలాలను పెంచండి

### 'క్యాచ్ ది రైన్'పై నల్గొండలో విస్తృత అవగాహన.. ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని పిలుపు






నల్లగొండ, జులై 23 (అన్వేషనేత్రం ప్రతినిధి): వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాల మట్టాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'క్యాచ్ ది రైన్' కార్యక్రమంపై నల్గొండ పట్టణంలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. "వర్షం ఎక్కడ కురిస్తే అక్కడే.. ఎప్పుడు పడితే అప్పుడే ఒడిసిపట్టాలి" అనే నినాదంతో ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీరు కాలువల ద్వారా వృథాగా వెళ్లకుండా ప్రతి ఇంటి వద్ద స్థలానికి అనుగుణంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. వీటి ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరగడంతో పాటు భవిష్యత్‌లో నీటి కొరతను అధిగమించవచ్చని వివరించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా పొదుపు సంఘాల సభ్యులు, ఇంటి యజమానులు, ప్రజలకు వర్షపు నీటి సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రతి కాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని మెప్మా సిబ్బంది, వనరుల వ్యక్తులకు సూచించారు. ఇందులో భాగంగా 7వ డివిజన్ చైతన్యనగర్, 20వ డివిజన్ పెద్దబండ, 40వ డివిజన్ సావర్కర్ నగర్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, భూగర్భ జలాల పరిరక్షణ అవసరం, నీటి భద్రతలో ప్రజల భాగస్వామ్యం గురించి వివరించారు. కార్యక్రమాల్లో మెప్మా సిబ్బంది, వనరుల వ్యక్తులు, మహిళా పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో వరుసగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో నీటి సంరక్షణపై చైతన్యం పెంచనున్నట్లు అధికారులు తెలిపారు.

## శాంతియుత నిరసన









**నకిరేకల్ :-**

నీట్ (చీజుజు) ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, ఏఐసీసీ నాయకత్వం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు.నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు మానుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య గారు, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల--మాధవ్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదగోని కొండయ్య గారు, టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిసాగర్ మండలం శిల్గాపూర్ గ్రామానికి చెందిన రైతు కట్టెబోయిన వెంకటయ్య గారి గేదె ఈ రోజు పొలంలో మేత మేస్తూ ఉన్నప్పుడు నిర్లక్ష్యం గా కరెంట్ తీగలు ఉండడంతో కరెంట్ షాక్ కొట్టి చనిపోవడం
విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
కారణంగా ఈ సంఘటన జరిగినది కావున రైతుని ప్రభుత్వం అందుకోవాలసిందిగా
స్థానికులు నాయకులు ప్రజలు
కోరుతున్నాడు

# రాహుల్, ప్రియాంకల అరెస్టుకు నిరసనగా చిట్యాలలో కాంగ్రెస్ ఆందోళన:మోదీ దిష్టిబొమ్మ దహనం

**చిట్యాల, జూలై 22 (అన్వేషణ నేత్రం ఎడిటర్ న్యూస్):**

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ చిట్యాల సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి, భారీ జనసందోహం మధ్య దహనం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోకల దేవదాస్ నాయకత్వంలో నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు





చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పోకల దేవదాస్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసేందుకు అరెస్టులను ఉపయోగించడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే నేతలను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్బంధ చర్యలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని, ప్రజల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆందోళనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేశారన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, ఆ చర్యను తీవ్రంగా ఖండించారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేపర్ లీకేజీ వ్యవహారంపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకు మౌనం వహిస్తున్నారు

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంపై వారి మౌనం అనేక ప్రశ్నలకు దారితీస్తోంది
బిఆర్ఎస్ గత పేపర్ లీకేజీలపై / ప్రస్తుత పేపర్ లీకేజీలపై మాట్లాడాలి

విద్యార్థుల భవిష్యత్తుతో, నిరుద్యోగుల జీవితాలతో ఆట్లాడుకునే పార్టీలు మనకు అవసరమా ప్రజలారా తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయిని వారి చదువులకే ఖర్చు చేస్తున్నారు. అలాంటి కుటుంబాల ఆశలు, ఆకాంక్షలు పోటీ పరీక్షలపై ఆధారపడి ఉంటాయి. కానీ కొన్ని సందర్భాల్లో పోటీ పరీక్షలు అవినీతి, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి ఆరోపణలతో వివాదాస్పదం కావడం అత్యంత బాధాకరం.ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు లేదా ఉద్యోగాల గురించి ఈ సందర్భంలో మేము మాట్లాడటం లేదు. ఒక సామాన్య పౌరుడిగా అడుగుతున్న ప్రశ్న ఒక్కటే---కనీసం పోటీ పరీక్షలను అయినా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, న్యాయబద్ధంగా నిర్వహించలేరా?ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది పోయి, వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం లేదా అసలు సమస్య నుంచి దృష్టి మళ్లించడం సరైన విధానం కాదు. చర్చ జరగాల్సింది విద్యార్థుల భవిష్యత్తు గురించి, పరీక్షల విశ్వసనీయత గురించి, బాధ్యత వహించాల్సిన వ్యవస్థ గురించి.విద్యార్థులకు న్యాయం చేయలేని పరిస్థితిలో మనం ఉండకూడదు. పోటీ పరీక్షలపై ప్రతి విద్యార్థికి, ప్రతి తల్లిదండ్రికి విశ్వాసం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత.ఈ నేపథ్యంలో, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మేము కోరుతున్నాం. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రశ్నాపత్రాల భద్రత, పరీక్షల నిర్వహణ, దర్యాప్తు మరియు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా పటిష్ఠమైన వ్యవస్థను అమలు చేయాలి. విద్యార్థుల భవిష్యత్తు ఏ రాజకీయానికీ అతీతం. వారి నమ్మకాన్ని కాపాడటం ప్రతి ప్రభుత్వానికి అత్యున్నత బాధ్యత.



గాదె శివ చౌదరి
కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు





**మన్సూరాబాద్ డివిజన్:-**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారి అరెస్టును, జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ చౌరస్తా లో నిరసన తెలిపి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బొడిగె స్వామిగౌడ్ మరియు యువనాయకులు జక్కిడి సత్యతేజ రెడ్డి గార్లు మాట్లాడుతూ, నీట్ పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ రెడ్డి, సికింద్రాబాద్ జిల్లా ఓబీసీ అబ్జర్వర్ పోచబోయిన వినోద్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి,విఠల్ రెడ్డి, రాజశేఖర్, గిరి, లింగం యాదవ్, శ్రీకాంత్, జాకీర్, నజీర్, ఆంజనేయులు, వెంకట స్వామిగౌడ్, కృష్ణ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కామ్రేడ్ లక్ష్మీ సెహగల్ ఆశయ సాధనకు కృషి చేయాలి. --- ఐద్వా

భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, ఇండియన్ నేషనల్ ఆర్మీ రాణి ఝాన్సీ రెజిమెంట్ కమాండర్, మహిళా విముక్తి ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ కెప్టెన్ లక్ష్మీ సెహగల్ గారి వర్ధంతిని పురస్కరించుకొని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో



ఈరోజు స్థానిక మున్సిపల్ పార్క్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, లక్ష్మీ సెహగల్ స్వాతంత్ర్య సమరంలోనే కాకుండా మహిళల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప విప్లవకారిణి అని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ పిలుపుతో ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి రాణి ఝాన్సీ రెజిమెంట్‌కు నాయకత్వం వహించి మహిళల ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం కూడా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, మహిళలపై జరుగుతున్న వివక్ష, అన్యాయాలపై నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం లక్ష్మీ సెహగల్‌దని ఆమె తెలిపారు. నేటి సమాజంలో మహిళలపై పెరుగుతున్న హింస, వివక్షను ఎదుర్కొంటూ సమాన హక్కుల సాధన కోసం లక్ష్మీ సెహగల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పిస్తూ, మహిళల సాధికారత, సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, శ్రీవాణి , మల్లేశ్వరి పౌర్ణమి సుశీల పారిజాత శ్రీవే ణి మల్లేశ్వరి తదితరులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
జిల్లా కార్యదర్శి నల్గొండ 9490209264

## విద్యా నగర్ పార్క్‌లో వైభవంగా ఆషాఢమాస గోరింటాకు పండుగ

**నల్లగొండ,జులై 23 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

రామగిరి బోయవాడలోని విద్యా నగర్ కాలనీ మహిళలు ఆషాఢ మాస గోరింటాకు పండుగను విద్యా నగర్ పార్క్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గౌరీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు చెట్టుకు పూజలు చేసి, గోరింటాకును చేతులకు అలంకరించుకుని ఆనందోత్సాహాలతో వేడుకను జరుపుకున్నారు.విద్యానగర్ పార్క్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్న మహిళలందరికీ ఘనంగా భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బిగోని కవితా రమేష్, చికిలం సంధ్యారాణి, గాయత్రి, గోవిందమ్మ, పద్మ, రజనీ, లీలాదేవి, లక్ష్మి, ఉమ, సత్తెమ్మ, భవాని, రేణుక, నీలిమ, యాదమ్మ,విజయలక్ష్మి,రజిత, గీత,తులసి తదితరులు పాల్గొన్నారు.






# పేపర్ లీక్‌పై దేవరుప్పులలో కాంగ్రెస్ నిరసన..

## విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గారు..




కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..దేవరుప్పుల: చీజుజు పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ దేవరుప్పుల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, చీజుజు పేపర్ లీక్‌తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇలాంటి ఘటనలు దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను అణచివేయడం కాకుండా వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.





## స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదంతో భారతీయుల్లో ఐక్యతను నింపిన మహనీయుడు,






లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గారి జయంతి సందర్భంగా వారి దివ్య స్మృతికి నివాళులు అర్పిస్తున్నాం..??.
దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన విప్లవ వీరుడు, బిటిషర్లపై ఎగిసిన విప్లవ కెరటం చంద్రశేఖర్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళు లు అర్పిస్తున్నాం..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

## డాక్టర్: వెంకట్ రెడ్డి పాల్వాయి..

పీఏ పల్లి ప్రజలు కోరుకుంటున్నారు మీ రాకను స్వాగతిస్తున్నారు మీరు మండలంలో ఏదో ఒక పదవిలో చూడాలని తపన పడుతున్నారు జెడ్పిటిసి అయినా సరే ఎంపీపీ అయినా సరే మా సారు పోటీలో నిలవాలి మా సార్ ని తప్పకుండా అధిక మెజార్టీతోటి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిపించుకోవడానికి మేమంతా ఆహర్నిశలు కృషిచేసి కష్టపడి అత్యధిక మెజార్టీ తోటి దేవరకొండ నియోజకవర్గం లోని మొదటి విజయంగా మా డాక్టర్ వెంకట్ రెడ్డి గారిని గెలిపించుకుంటామని ఎవరి నోట చూసిన ఇదే మాట ఎవరి కన్నుల్లో చూసిన ఇదే ఆనందం ఎవరి మనసులో చూసిన డాక్టర్ గారే మరీ ముఖ్యంగా యువత ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు డాక్టర్ గారి నామినేషన్ ఇంకెప్పుడు అని ఎదురుచూస్తున్నారు యువత ఎదురుచూస్తుంది యువనాయకత్వాన్ని ఎన్నో ఏళ్ల తరబడిగా ఆ సమయం రానే వస్తుంది పీఏ పల్లి మండలం లోని అతిపెద్ద వయసుకుడిగా రాజకీయాల్లో రాణిస్తాడు మేము అంతా మా నాయకునికి వెన్ను దన్నుగా ఉండి గెలిపించుకోవడానికి సంసిద్ధంగా ఉన్నాము అని తను చేస్తున్న సేవలు మరువలేనివని ప్రజలకు నిత్యం ఉపయోగపడే వృత్తిలో ఉన్నటువంటి డాక్టర్ గారిని రాజకీయంగా గెలిపించుకుంటే ఇంకా ప్రజలకు ఎక్కువ సేవ చేయడానికి అవకాశం ఉంటుందని. ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఇవన్నీ వింటున్న మాలాంటి కరుడుగట్టిన అభిమానులం అభిమానం అంటే అతని పైసలు చూసో లేకపోతే తన సామాజిక వర్గాన్ని పెంచుకోలేదు మేము మాతోపాటు లియువ నాయకుడుగా ఉన్నందుకుగాను తన చేస్తున్న వృత్తిపరమైనటువంటి సేవలకు గాను పేదలకు అందిస్తున్నటువంటి ఆర్థిక సహాయాలకుగాను ఆకర్షితులమై అతనికి అభిమానులుగా మారడం జరిగింది అంతేకానీ భయానికో ఇంకో దానికో చూసి అభిమానం పెంచుకోలేదు తన మంచితనానికి అభిమానులుగా మారిపోయాం. ఇవన్నీ వింటున్నటువంటి మేము డాక్టర్ గారికి పదేపదే ప్రజల నుంచి వచ్చే సమాచారాన్ని డాక్టర్ గారికి చేరవేస్తూ వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు మీరు రాకని కోరుకుంటున్నారు మిమ్మల్ని స్వాగతిస్తున్నారు మిమ్మల్ని గెలిపించడానికి శ్రమ పడటానికి వారం ఇష్టపడుతున్నారు తప్పకుండా మీరు రాజకీయాల్లో పోటీ చేయాలని పేద ప్రజలకు ఆశలు పెట్టుకున్న అభాగ్యులకు అండగా ఉండాలని ఎప్పటికప్పుడు చెబుతుండడం డాక్టర్ గారు కూడా మాకు చెప్పడం జరిగింది నమ్మకంగా తప్పకుండా ఎమ్మెల్యే గారు అవకాశం ఇస్తే ఈ ఎన్నికల్లో నేను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను తప్పకుండా నా మీద నమ్మకం పెట్టినటువంటి ప్రజలకు నమ్మకం అమ్ము కాకుండా చూసుకునే బాధ్యత నాపైన ఉందని అలాగే కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడు ఇదేవిధంగా నేను సహకారం అందిస్తానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అన్ని విధాలుగా తోడుగా ఉంటానని నాకు రాజకీయంగా



అవకాశం ఇవ్వబోతున్నటువంటి గౌరవ స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ ఇంతటి అభిమానాన్ని పెంచుకున్నటువంటి ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని డాక్టర్ గారు అనడం చాలా సంతోష పరిచింది. ప్రజలతో ప్రజా నాయకుడు డాక్టర్ గారితో పంచుకున్నటువంటి సమాచారాన్ని అంతా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రజలకు నాయకుడికి అందరికీ తెలియజేయాలని చిన్న ఆలోచనతో ఈ విధంగా పోస్ట్ చేయడం జరిగింది.)





నకిరేకల్

ా×జజ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గారు కేక్ కట్ చేసి, మీనాక్షి నటరాజన్ గారికి మరియు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొని జన్మదిన వేడుకలను నిర్వహించారు.

ఈరోజు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారత రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై విచక్షణారహితంగా దాడి చేసి ఎంతోమంది విద్యార్థులు చేతులు కాళ్లు విరిగి రక్తాలు కారి హాస్పిటల్ పాలైన సందర్భంగా అదేవిధంగా గాయపడిన విద్యార్థులకు మద్దతు పలికిన జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాహుల్ గాంధీ గారిని మరియు ప్రియాంక గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేసి దాడి చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని చనిపోయిన విద్యార్థులకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని






నీట్ ఎగ్జాం లీకేజ్ చేసిన ఆఫీసర్లను కఠిన శిక్షలు వేయాలని భారీ ధర్నా నిర్వహించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్
శ్రీ మందుల సూర్య కిరణ్ గారు










RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట




# జింబాబ్వే గడ్డపై అడుగుపెట్టిన భారత్..

ఇంగ్లాండ్ పర్యటన ముగిసింది. ఆదివారం (జులై 19, 2025) లార్డ్స్ వేదికగా జరిగిన చివరి వన్డేలో భారత్ ఓడిపోయి.. సిరీస్ కోల్పోయింది. అయితే ఇది జరిగిన రెండు రోజుల వ్యవధిలోనే టీమిండియా మరో పర్యటనకు సిద్ధమైంది. జులై 23 నుంచి జింబాబ్వేతో 3 టీ20ల సిరీస్ జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే జట్టును సెలక్టర్లు ఎంపిక చేశారు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగింది. ఇక ఈ సిరీస్ కోసం ఒక్క చోట చేరిన భారత ఆటగాళ్లు.. మంగళవారం (జులై 21) జింబాబ్వేలో అడుగుపెట్టారు. ఈ మేరకు భారత ఆటగాళు జింబాబ్వే ప్రయాణానికి సంబంధించిన వీడియోను బీసీసీఐ.. సోషల్ మీడియాలో షేర్ చేసింది. ముంబై టు హరారే అని క్యాప్షన్ ఇచ్చింది. ఇందులో తిలక్ వర్మ, ప్రభ్ సిమ్రాన్ సింగ్, మయాంక్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్ తదితరులు కనిపించారు. టీమిండియా సీనియర్ జట్టుకు షెడ్యూల్ బిజీగా ఉండటంతో.. వీవీఎస్ లక్ష్మణ్ .. ఈ సిరీస్‌కు తాత్కాలిక హెడ్ కోచ్‌గా ఎంపికయ్యాడు. జట్టుతో పాటు అతడు కూడా జింబాబ్వేకు వెళ్లాడు. భారత క్రికెట్ జట్టు ఇటీవల ముగిసిన ఇంగ్లాండ్ పర్యటనలో ఆశించిన స్థాయి ఫలితాలను సాధించలేకపోయింది. టీ20, వన్డే సిరీస్‌లలో ఓటమి పాలైన నేపథ్యంలో.. జింబాబ్వే పర్యటన కీలకంగా మారింది. యూకే పర్యటనలో ఎదురైన చేదు అనుభవాలను, చేజారిన సిరీస్‌ల పరాజయాలను పక్కన పెట్టి, జింబాబ్వేపై ఘన విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టాలని టీమిండియా పట్టుదలతో ఉంది. సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో, ఐపీఎల్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన యువ ఆటగాళ్లు.. ఈ సిరీస్‌లో తుది జట్టులోకి రానున్నారు. గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి భారత జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. టీ20 వరల్డ్ కప్ గెలిచినప్పటికీ.. దశాబ్దాల తర్వాత శ్రీలంక చేతిలో ఓడటం, సొంత గడ్డ మీద న్యూజిలాండ్ చేతిలో వైట్ వాష్‌కు గురి కావడం, ఐర్లాండ్, ఇంగ్లాండ్ గడ్డ మీద సిరీస్‌లు ఓడటం లాంటివి చోటు చేసుకున్నాయి. దీంతో గంభీర్ తీరు పట్ల విమర్శలు వస్తున్నాయి. ఐస్‌లాండ్ క్రికెట్ గంభీర్ పరువు తీసేలా ట్వీట్ వేసింది. ఇప్పుడు భారత జట్టు లక్ష్మణ్ మార్గదర్శకత్వంలో జింబాబ్వే టూర్‌కు వెళ్లింది. దీని వల్ల ఇప్పటికిప్పుడు గంభీర్‌కు వచ్చిన ఇబ్బందేం లేదు. సరిపడా విశ్రాంతి తీసుకొని, ఒత్తిడి తగ్గించుకోవడానికి ఇది గంభీర్‌కు ఉపకరిస్తుంది. కానీ భవిష్యత్తు టోర్నీల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేస్తేనే గంభీర్‌పై బీసీసీఐ నమ్మకాన్ని కొనసాగిస్తుంది. లేకపోతే 2027 వరల్డ్ కప్ తర్వాత అతడిపై వేటు పడే అవకాశం ఉంది.

# హిట్‌మ్యాన్‌ను పొగడ్తలతో ముంచెత్తిన రవిశాస్త్రి

లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డే మ్యాచ్ కంటే ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ వైపు చూస్తున్న భారత సెలెక్టర్లు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. రోహిత్ శర్మను ఇకపై జట్టులోకి తీసుకోకపోవచ్చని, లార్డ్స్ మ్యాచ్ అతనికి ఆఖరిది కానుందంటూ వార్తలు వచ్చాయి. అయితే 39 ఏళ్ల రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌లో విశ్వరూపం చూపించాడు. వింటేజ్ ఆటతో ఇంగ్లాండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. దీంతో తనపై విమర్శలు గుప్పించిన వారి నోళ్లను హిట్ మ్యాన్ మూయించాడు.మైదానం నలుమూలలా బాదుతూ రోహిత్ శర్మ ఆడిన షాట్లు లార్డ్స్ మైదానాన్ని హోరెత్తించాయి. తొలి రెండు వన్డేల్లో 11, 26 పరుగులు మాత్రమే చేసి విఫలమైన రోహిత్, ఆఖరి వన్డేలో అద్భుతంగా పుంజుకున్నాడు. 110 బంతుల్లో 138 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో 5 సిక్స్‌లు, 17 ఫోర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌పై భారత మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. రోహిత్ శర్మ తనకు తానుగా కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదని, తన అద్భుతమైన సెంచరీతో విమర్శకుల నోళ్లను శాశ్వతంగా మూయించేశాడని రవిశాస్త్రి పేర్కొన్నాడు. ఒక ఆటగాడు జట్టుకు అంత సేవ చేసిన తర్వాత ఇలాంటి రూమర్లు రావడం విసుగు కలిగిస్తుందని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు. రోహిత్ శర్మలో ఇంకా ఆడేందుకు కసి ఉన్నన్ని రోజులు అతడికి అవకాశం ఇవ్వాలని.. సెలెక్టర్లను కోరాడు. తనకు ఇక ఆడే సామర్థ్యం లేదని రోహిత్ భావించిన రోజే అతడే స్వయంగా తప్పుకుంటాడని రవిశాస్త్రి స్పష్టం చేశాడు. మరోవైపు తన రీఎంట్రీ ఇన్నింగ్స్ పై రోహిత్ శర్మ బీసీసీఐ అప్‌లోడ్ చేసిన వీడియోలో స్పందించాడు. బయట వచ్చే విమర్శలు, కామెంట్లు తనకు అనవసరమని, మైదానంలోకి వెళ్లి పరుగులు సాధించడమే తన బాధ్యత అని రోహిత్ చెప్పాడు. విమర్శలు లేకపోతే కిక్కు ఉండదని, బయట వారు చేసే పని వారు చేస్తుంటే, మైదానంలో తాను చేయాల్సిన పని తాను చేస్తానని ధీమా వ్యక్తం చేశాడు.



# హాకీ వరల్డ్‌కప్‌నకు భారత జట్టు ప్రకటన

2026 హాకీ ప్రపంచకప్? టోర్నమెంట్?కు హాకీ ఇండియా భారత జట్టును మంగళవారం ప్రకటించింది. 20 మంది సభ్యులతో కూడిన జట్టుకు హర్మన్?ప్రీత్ సింగ్ కెప్టెన్?గా వ్యవహరించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ వచ్చే నెల 15న ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?లకు నెదర్లాండ్స్, బెల్జియం సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ టోర్నీలో భారత్ పూల్ డీలో ఉంది. ఈ గ్రూప్?లో భారత్?తోపాటు ఇంగ్లాండ్, పాకిస్థాన్, వేల్స్ జట్లు ఉన్నాయి. పురుషుల టోర్నీలో 16 జట్లు పోటీలో ఉన్నాయి. నాలుగేసి జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ప్రపంచ కప్ జట్టు ఎంపికపై టీమ్ హెడ్ కోచ్ ఫుల్టన్ మాట్లాడారు. 'ఇది చాలా సమతుల్యమైన జట్టు. ఇందులో అనుభవం ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. అలాగే అద్భుతమైన ఫామ్‌లో ఉన్న యువ ఆటగాళ్లూ ఉన్నారు. ఈ ఇద్దరితో టీమ్ బ్యాలెన్స్?గా ఉంది. భారత్ ప్రపంచ కప్ గెలిచి 50 ఏళ్లు పూర్తయింది. అందుకే ఇది మాకు ఒక ప్రత్యేకమైన ఎడిషన్ కానుంది. ఆ చరిత్ర ఈ వరల్డ్?కప్?నకు మాకు ప్రేరణ ఇస్తుంది. ఒత్తిడిలో చురుకైన నిర్ణయాలు తీసుకోవడం, మంచి ఔట్?పుట్ ఇవ్వడంపైనే మేం దృష్టి పెట్టాము. మా ప్లేయర్లకు ఆట పట్ల నిబద్ధత ఉంది. వారు తమమత అత్యుత్తమ ప్రదర్శననిస్తూ, జట్టులో ఒకరినొకరు ప్రోత్సహించుకుంటున్నారు. పోటీ ఎంత కఠినంగా ఉంటుందో మాకు తెలుసు. కానీ మా ఆటపై మాకు నమ్మకం ఉంది. మా స్ట్రాటజీ సింపుల్. ఆటపైనే పూర్తి దృష్టి పెట్టడం, పూర్తి స్థాయిలో నిమగ్నమవుతూ టైటిల్ సాధించడమే మా టార్గెట్' అని కోచ్ అన్నారు. పురుషుల హాకీ వరల్డ్?కప్ 1971లో ప్రారంభం కాగా ఆ ఎడిషన్? (తొలి)లో భారత్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. రెండో ఎడిషన్??లో రన్నరప్?గా నిలిచింది. అయితే మూడో ఎడిషన్? (1975లో) ఫైనల్?లో పాకిస్థాన్?ను ఓడించిన టీమ్ఇండియా టైటిల్? ముద్దాడింది. అర్జిత్ పాల్ సింగ్ కెప్టెన్సీలో టీమ్ఇండియా 2-1 తేడాతో పాక్?ను ఓడించింది. ఇక ఆ తర్వాత భారత్ మళ్లీ ఈ టోర్నీలో టైటిల్ అందుకోలేదు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# షూటింగ్‌లో గాయపడ్డ బాలయ్య

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తుండగా, ఈ చిత్ర షూటింగ్ తాజాగా కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతుంది. అయితే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసరాలలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా, ఆయన అనుకోకుండా కాలు జారి కిందపడిపోయారు. దాంతో ఆయన మోకాలిక స్వల్ప గాయం అయింది. వెంటనే చిత్ర బృందం షూటింగ్ ఆపేసి బాలయ్యని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం ఇతర పరీక్షలు కూడా నిర్వహించారు. స్వల్ప గాయమే అయిందని, కంగారు పడాల్సిన పనిలేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే కొన్ని రోజుల పాటు బాలయ్య విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్టు సమాచారం. ఇక సినిమాల విషయానికి వస్తే.. గోపిచంద్ మలినేనితో పాటు కొరటాల దర్శకత్వంలోను బాలయ్య ఓ చిత్రం చేస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువసుధ ఆర్ట్స్, ఎస్ఎల్‌వీ సినిమాస్ సంస్థలు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలకృష్ణ ఈ సినిమాలో గత చిత్రాలకు భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని, మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో కూడిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌లో సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



# ఎన్టీఆర్,త్రివిక్రమ్ గాడ్ ఆఫ్ వార్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. నటుడు సిద్దార్థ్ మల్హోత్రాను వివాహం చేసుకున్న తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే త్రివిక్రమ్ దర్శకత్వంలోని 'గాడ్ ఆఫ్ వార్' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం.



# రామ్‌చరణ్‌తో సుకుమార్ మూవీ

క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434